ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

# అంతర్జాలంలో తెలుగు సాహిత్య ప్రక్రియలు - ఒక పరిశీలన

**డా.ఆశీర్వాదం తాడిమళ్ళ**

తెలుగు అధ్యాపకులు

పిఠాపురం రాజా ప్రభుత్వ కళాశాల (అ),కాకినాడ

Received: 5/08/2026
Article Accepted: 05/09/2026
Published Online: 09/09/2026
DOI:10.53414/Sahithyatharangini.2026.3.3.177

**సారాంశం**

తెలుగు సాహిత్యం తన సుదీర్ఘ చరిత్రలో అనేక సాహిత్య ప్రక్రియలను ఆవిష్కరించి, సమాజంలోని భావాలను, అనుభవాలను ప్రతిబింబిస్తూ అభివృద్ధి చెందింది.ఇతిహాసాలు, పురాణాలు, కావ్యాలు, ప్రబంధాలు, శతకాలు, దండకాలు, కీర్తనలు, అవధానం వంటి ప్రాచీన సాహిత్య ప్రక్రియలు తెలుగు సాహిత్య వైభవాన్ని చాటుతున్నాయి.

ఆధునిక కాలంలో కథ, వ్యాసం, పరిశోధన, లేఖారచన, పేరడీ, మ్యూజింగ్స్, సమీక్ష, నాటకం, బాలసాహిత్యం వంటి ప్రక్రియలు విస్తృత ప్రాచుర్యం పొందాయి.అంతర్జాలం తెలుగు సాహిత్య ప్రక్రియలకు కొత్త వేదికగా మారి, పాత మరియు కొత్త సాహిత్యాన్ని ప్రపంచవ్యాప్తంగా పాఠకులకు చేరువ చేస్తోంది.బ్లాగులు, వెబ్‌సైట్లు, అంతర్జాల పత్రికలు, సామాజిక మాధ్యమాలు తెలుగు సాహిత్య సృష్టి, ప్రచారం మరియు పరిరక్షణలో ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి.ఇ-పుస్తకాలు, ఆడియో, వీడియో రూపాల ద్వారా పురాణాలు, ఇతిహాసాలు, కీర్తనలు, జానపద గేయాలు వంటి ప్రాచీన సాహిత్య సంపదకు నూతన జీవం లభిస్తోంది.అదేవిధంగా ఆధునిక మరియు అత్యాధునిక కవితా రూపాలు అంతర్జాలం ద్వారా వేగంగా విస్తరిస్తున్నాయి.పరిశోధకులు, రచయితలు, కవులు, ఔత్సాహికులు తమ సృజనలను స్వేచ్ఛగా పంచుకోవడానికి అంతర్జాలం ఒక సమర్థవంతమైన వేదికగా నిలుస్తోంది.అందువల్ల అంతర్జాలం తెలుగు సాహిత్య ప్రక్రియల పరిరక్షణ, ప్రచారం, పరిణామం మరియు ప్రజాదరణకు దోహదపడుతున్న ఆధునిక మాధ్యమంగా గుర్తించవచ్చు.ఈ అధ్యయనం ద్వారా తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియలు అంతర్జాలంలో పొందుతున్న స్థానం, ప్రాచుర్యం మరియు పరిణామాన్ని సమగ్రంగా పరిశీలించవచ్చు.

**కీలక పదాలు**

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

తెలుగు సాహిత్యం, సాహిత్య ప్రక్రియలు, ప్రాచీన సాహిత్యం, ఆధునిక సాహిత్యం, అంతర్జాలం, తెలుగు బ్లాగులు, వెబ్‌సైట్లు, సామాజిక మాధ్యమాలు, జానపద సాహిత్యం, సాహిత్య పరిశోధన, పురాణాలు, ఇతిహాసాలు, కవిత్వం, కథ, వ్యాసం, బాలసాహిత్యం

సహితస్య భావమ్ సాహిత్యం" హితములో కూడుకున్నది సాహిత్యమని భావం. "ఒక కవి దర్శనం నుండి ఒక సమగ్ర ఈ సామాజికులకు అందించాలనే ప్రయోజనంతో రచనా రూపంలో అభినవంగా అవతరించే సాహితీమూర్తిమత్వమే ప్రక్రియ" తెలుగు సాహిత్య విమర్శ దర్శనంలో చెప్పారు. సాహిత్య రచనలో కవి పాఠకుని మెప్పించడానికి, అతనికి ఒక అనుభూతిని అందించడానికి ఎంచుకునే రచనా విధానాన్ని 'ప్రక్రియ' అనవచ్చు.

పురాణేతిహాసాలు మొదలుకొని ఆధునిక సూక్ష్మ కవితల వరకు కవులు, రచయితలు తమ సృజనాత్మకతను వివిధ ప్రక్రియల రూపంలో చాటుకుంటున్నారు. ఉదాహరణకు రామాయణాన్ని ఒక శిష్ట కవి కావ్యంగానో, నాటకంగానో చెబితే అదే రామాయణాన్ని ఒక పామరుడు జానపద గేయంగా పాడుకుంటాడు, ఒక ఆధునిక కవి రామాయణ కథనే వచన గేయంగానో, పాటగానో రాయవచ్చు. మరో రచయిత కథగానో, నాటిక గానూ చిత్రీకరించవచ్చు. తెలుగు భాషలో ఉన్న అనేక సాహిత్య ప్రక్రియలను సౌలభ్యం కొరకు కాలానుగుణంగా ప్రాచీన, ఆధునిక సాహిత్య ప్రక్రియలుగా వర్గీకరించుకోవచ్చు.

ప్రాచీన సాహిత్య ప్రక్రియల్లో ఇతిహాసం, పురాణం, కావ్యం, ప్రబంధం, నాటకం, అవధానం, కీర్తన, యక్షగానం, దండకం, శతకం, ఉదాహరణ వంటివి కనబడుతుండగా, ఆధునిక సాహిత్య ప్రక్రియల్లో విమర్శ, కథ, కథానిక, పీఠిక, మ్యూజింగ్స్, వ్యాసం, వచన కవిత, మినీ కవిత, పరిశోధన, పేరడీ, సినిమా సాహిత్యం వంటివి చూస్తున్నాము.

**అంతర్జాలంలో సాహిత్య ప్రక్రియలు:-**

అంతర్జాలంలోని బ్లాగులు, వెబ్సైట్లు, సామాజిక మాధ్యమాలను పరిశీలిస్తున్న కొద్ది మనకు అనేక తెలుగు సాహిత్య ప్రక్రియలు కనబడుతాయి. చాలా మంది ప్రసిద్ధ కవులు, రచయితలు, వర్ధమాన కవులు, ఔత్సాహికులు తమ భావనలకు ఏదో ఒక సాహిత్య ప్రక్రియా రూపాన్ని ఇస్తున్నారు. ఇంకెంతో మంది స్వయంగా అనేక సాహిత్య/కవితా ప్రక్రియలను రూపొందిస్తున్నారు. వీటన్నింటి వల్ల తెలుగు సాహిత్యం, కొత్త తరాలకు చేరువై మరింత అభివృద్ధి చెందుతున్నదని చెప్పవచ్చు.

**ప్రాచీన సాహిత్య ప్రక్రియలు :-**

అంతర్జాలంలోని సమాచారాన్ని లోతుగా పరిశీలిస్తే ప్రాచీన సాహిత్యానికి సంబంధించిన సాహిత్య ప్రక్రియాంశాలు తక్కువగా ఉన్నాయని చెప్పవచ్చు. దీనికి కారణం కంప్యూటర్ వినియోగం సాంకేతికపరమైనది కావడం వల్ల ముందటి తరం వారికి దీని వినియోగం తెలియక, ప్రాచీన సాహిత్య ప్రక్రియలకు సంబంధించిన అంశాలు అంతర్జాలంలో ఎక్కువగా పొందుపరిచలేదేమో! అయినప్పటికీ కొంత మంది మాత్రం తెలుగు భాషా సాహిత్యాలపై మక్కువతో ప్రాచీన సాహిత్యాలకు సంబంధించిన అంశాలను కూడా వివిధ బ్లాగుల్లో, వెబ్‌సైట్లలో, సోషల్ నెట్వర్క్ల పొందుపరుస్తున్నారు.

**పురాణేతిహాసాలు:-**

భక్తి సాహిత్యంలో పురాణేతిహాసాలది విశిష్టమైన స్థానం. 'ఇతి -హాస' అనగా 'ఇలా జరిగింది' అని చెప్పేవి ఇతిహాసాలు. మన సాహిత్యంలో అష్టాదశ పురాణాలుండగా, రామాయణ మహాభారతాలను మనం ఇతిహాసాలుగా చెప్పుకుంటాము.

**ఇతిహాసాలు:-**

ఇతిహాసాలైన రామాయణ మహాభారతాలకు సంబంధించిన అనేక అంశాలు మనకు అంతర్జాలంలో కనబడుతాయి. కవిత్రయ భారతంలోని ప్రసిద్ధ పద్యాలు, పద్యాలకు వ్యాఖ్యానాలు, వచన రచనలు, అనుకరణలు అనేకం అంతర్జాలంలో పొందుపరిచారు. అదేవిధంగా తెలుగులోని అనేక రామాయణాలలోని ప్రసిద్ధ ఘట్టాలు, పద్యాలు మొదలగునవి మనకు బ్లాగుల్లో, వెబ్సైట్లలో గమనించవచ్చు. రామాయణ కథను సంక్షిప్తంగా, అదేవిధంగా మహాభారతకథను సంపూర్ణంగా అంతర్జాల విజ్ఞానసర్వస్వం 'వికీపీడియాలో' పొందుపరిచారు. 'ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్' వారు రామాయణ, భారతాలకు సంబంధించిన అనేక పుస్తకములను అదే విధంగా ప్రవచనాలను కూడా వారి వెబ్సైట్ లో పొందుపరిచారు. పల్లి సాంబశివరావు గారు వాల్మీకి రామాయణాన్ని టీకాతాత్పర్య సహితంగా 'వాల్మీకి తెలుగు రామాయణం' అనే పేరుతో 'తిరుమల తిరుపతి దేవస్థానము' వారు కవిత్రయ భారతానికి ఎంతో మంది ప్రముఖ పండితులచే టీకా తాత్పర్యాలు రాయించి పుస్తక ముద్రణ చేయడం జరిగింది. ఆ పుస్తకాలు అందరికీ అందుబాటులో ఉండాలన్న సదాశయంతో ఇ-పుస్తకముల రూపంలో వారి వెబ్సైట్ నందు ఉంచినారు.

**పురాణములు:**

వ్యాస మహర్షి అష్టాదశ పురాణములను రచించినట్టుగా చెబుతారు. అవి బ్రహ్మ పురాణం, పద్మ పురాణం, విష్ణు పురాణం, శివ పురాణం, లింగ పురాణం, గరుడ పురాణం, నారద

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

పురాణం, భాగవత పురాణం, అగ్ని పురాణం, స్కంద పురాణం, భవిష్య పురాణం, బ్రహ్మవైవర్త పురాణం, మార్కండేయ పురాణం, వామన పురాణం, వరాహ పురాణం, మత్స్య పురాణం, కూర్మ పురాణం, బ్రహ్మాండ పురాణం. వీటిలో 'భాగవతం' తెలుగు వారికి అత్యంత ప్రియమైన గ్రంథం. పోతన ఆంధ్రీకరించిన భాగవతంలోని ఒక్క పద్యమైన రాని తెలుగు వాడుండడనేది ఈ నేల మీద ప్రచారంలో ఉన్న నానుడి. అటువంటి భాగవతానికి సంబంధించిన విశేషమైన సమాచారం మనకు అంతర్జాలంలో దొరుకుతుంది. అటువంటి సమాచారాన్ని అందించే వాటిలో 'పోతన తెలుగు భాగవతం' అనే వెబ్సైట్ ప్రముఖంగా చెప్పుకోవచ్చు. ఊలపల్లి సాంబశివరావు గారు పోతన భాగవతాన్ని టీకా తాత్పర్య సహితంగా, అందరికీ అర్థమయ్యే సరళ భాషలో రాసి ఈ వెబ్సైట్ నందు పొందుపరచడం జరిగింది.

**ప్రబంధాలు:**

ప్రబంధం'. అష్టాదశ వర్ణనలతో ఇది కూడుకుని ఉంటుంది. ప్రస్తుతం కావ్యాన్ని, ప్రబంధాన్ని సమానార్థకంలో వాడటం చూస్తున్నాము. తెలుగు భాషలో కొన్ని వందల కావ్యాలు వచ్చాయి. అందులో కొన్నింటికి సంబంధించిన అంశాలు మనకు అంతర్జాలంలో కనబడుతున్నాయి. 'ఈమాట' అంతర్జాల పత్రికలో పెద్దన రచించిన మనుచరిత్ర ప్రబంధమును 'అచ్చంగా తెలుగు' అంతర్జాల పత్రికలో 'మనుచరిత్రకు ఒక పామరుడి ప్రశంస' పేరుతో సుదీర్ఘ వ్యాసం ఆకట్టుకుంటుంది. 'ఇవేకాకుండా అనేక ప్రబంధముల సమాచారాన్ని చాలా మంది అంతర్జాలంలో పొందుపరిచారు.

**పదములు:**

'పదములు' అనే మాటకు కీర్తనలు అని అర్థం. జానపద సాహిత్యంలో వీటిని పదములు అని ప్రస్తావిస్తారు. నవవిధ భక్తిమార్గములలో ఇది ఒకటి. తెలుగులో అన్నమాచార్యున్ని 'పదకవితా పితామహుని'గా ప్రస్తావిస్తుండగా, త్యాగయ్య, క్షేత్రయ్య, రామదాసు మొదలగు వారు రచించిన పదములు ఎంతో ప్రఖ్యాతిచెందాయి. 'ఆంధ్రభారతి' వారి వెబ్సైట్లో 'కీర్తనలు' అనే శీర్షిక కింద అన్నమయ్య, త్యాగరాజు, క్షేత్రయ్య, రామదాసులతో పాటు దాసు శ్రీరాములు, తూము నరసింహదాసు మొ||గు వారు రచించిన కొన్ని వందల కీర్తనలు పొందుపరిచారు. 'బ్లాగులు, వెబ్సైట్లలోనే కాకుండా సామాజిక మాధ్యమాల్లో సైతం అనేక కీర్తనలు ఆడియో, వీడియో రూపంలో కనబడుతున్నాయి.

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

**దండకం:**

సంస్కృతం నుండి తెలుగులోనికి వచ్చిన సాహిత్య ప్రక్రియలలో దండకం ఒకటి. ఆపకుండా ఏకధాటిగా చేసే స్తోత్రమును 'దండకము' అని అంటారు. ప్రాచీన, అనేక మంది కవులు భగవంతుని స్తోత్రాలను దండకాలుగా రచించారు. ప్రాచీన దండకాలలో బమ్మెర పోతన రచించిన 'భోగినీ దండకం మాత్రమే బ్లాగులో కనబడుతున్నది. ఆధునిక దండకాలు చాలావరకు భక్తి సంబంధిత బ్లాగుల్లో, వెబ్సైట్లలో టెక్స్ట్, ఆడియో రూపంలో కూడా అందుబాటులో ఉన్నవి.

**శతకం:**

తెలుగు సాహిత్యములో అత్యంత ప్రసిద్ధమైన సాహిత్య ప్రక్రియలలో శతకము ఒకటి. వంద పద్యాలతో కూడుకుని ఉన్నదానిని 'శతకము' అని పిలుస్తారు. మకుటము, ముక్తకము శతకానికున్న ప్రధాన లక్షణాలు, ప్రాచీన కవులు చాలా మంది శతకములను అభ్యాసము కొరకు, దైవ ప్రార్థన కొరకు రాసినట్లుగా చెబుతారు. 'వికాస్ పీడియా' తెలుగు వెబ్సైట్లో తెలుగులోని ప్రసిద్ధ శతకాలైన వేమన, సుమతీ, భాస్కర, దాశరథీ, కుమార శతకాలను తాత్పర్య సహితంగా పొందుపరిచారు. అదే విధంగా 'తెలుగు థీసిస్' వారు వివిధ మూలాలలో గల శతకాలను సేకరించి ఒకే చోట ఇ-పుస్తకాల రూపంలో అందుబాటులో ఉంచారు.

**అవధానం:**

"అవధానం అనేది తెలుగు సాహిత్యంలో ఒక విశిష్ట ప్రక్రియ. సంస్కృతం, తెలుగు కాకుండా వేరే ఏ భాష లోనూ ఈ ప్రక్రియ ఉన్నట్లు కనపడదు. క్లిష్టమైన సాహితీ సమస్యలను అలవోకగా పరిష్కరిస్తూ, చమత్కార పూరణలను అవలీలగా పూర్తిచేస్తూ, అసంబద్ధ, అసందర్భ ప్రశ్నలను సమర్థంగా ఎదుర్కొంటూ, ఆశువుగా పద్యాలు చెప్తూ వీటన్నిటినీ ఏక కాలంలో అవధాని చేసే సాహితీ విన్యాసమే అవధానం." ఈ ప్రక్రియ తెలుగులో చాలా ప్రసిద్ధమైనది.

**ఆధునిక సాహిత్య ప్రక్రియలు:**

క్రీ.శ. 1875 నుండి నేటి వరకు ఉన్న కాలాన్ని తెలుగు సాహిత్య చరిత్రలో 'ఆధునిక యుగము' అని సాహిత్య పరిశోధకులు పిలుస్తారు. ఈ కాలంలో తెలుగులో వచ్చిన సాహిత్య ప్రక్రియలను 'ఆధునిక సాహిత్య ప్రక్రియలు' అని చెప్పవచ్చు. ఈ ప్రక్రియలపై ఆంగ్ల భాష ప్రభావం

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

కనబడుతుంది. ఇటువంటి ఆధునిక సాహిత్య ప్రక్రియలకు సంబంధించిన అంశాలు అంతర్జాలంలో విస్తృతంగా అందుబాటులో ఉన్నాయి.

**కథ:**

తెలుగు సాహిత్య ప్రక్రియలలో అత్యంత ఆదరణ కలిగిన ప్రక్రియ కథ. చిన్నపిల్లల మొదలుకొని పెద్దలవరకు కథలంటే ఇష్టపడని వారుండరు. తెలుగు సాహిత్యంలో కూడా అనేక మంది కథకులు అద్భుతమైన కథలతో మన భాషను సుసంపన్నం చేశారు. పరిమాణాన్ని బట్టి కథను నవలిక, కథానిక, గల్పిక, వంటి పేర్లతో పిలుస్తారు. అంతర్జాలంలోని వెబ్సైట్లని పరిశీలిస్తే మనకు అనేక కథలు కనబడుతాయి. కొన్నింటిలో పంచతంత్రం వంటి ప్రాచీన ప్రసిద్ధ కథలను పొందుపరచగా, మరికొన్నింటిలో ఆధునిక రచయితల స్వతంత్ర రచనలు అందుబాటులో ఉన్నాయి. చాలా అంతర్జాల పత్రికలలో కథను ఒక శీర్షిక కింద నిర్వహించడం, కథారచన పోటీలు నిర్వహించడం వంటివి చేస్తూ, అంతర్జాలంలో కథారచయితలను ప్రోత్సహిస్తున్నారు.

**వ్యాసం:**

వ్యాసాన్ని ఆంగ్లంలో 'Essay' అని అంటారు. ఏదైనా ఒక అంశాన్ని గురించి సవివరంగా విస్తరించి రాస్తే దానినే 'వ్యాసం' అనవచ్చు. వ్యాసాలను అందులో ఉండే అంశాలను బట్టి సాహిత్య వ్యాసాలు, శాస్త్రీయ వ్యాసాలు, పరిశోధన వ్యాసాలు, ఆర్థిక వ్యాసాలు, సమీక్ష వ్యాసాలు, రాజకీయ వ్యాసాలు, సంపాదక వ్యాసాలు, భాషా వ్యాసాలు ఇలా చాలా రకాలుగా వర్గీకరించుకోవచ్చు. ఇటువంటి అనేక వ్యాసాలు మనకు అంతర్జాలంలో కనబడుతున్నాయి. వెబ్సైట్ లో అనేక రంగాలకు చెందిన ప్రముఖులు, ఆటలు, సినిమాలు, స్వాతంత్ర్య సమర యోధులు, తెలుగు భాష వంటి విభిన్న అంశాలపై వ్యాసాలను పొందుపరిచారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం కేంద్రంగా ఏర్పాటుచేసిన తెలుగు సాహిత్య వేదిక అనే బ్లాగులో '' ఆచార్యులు రచించిన భాషా సాహిత్యాల వ్యాసాలు ఆకట్టుకుంటాయి. ఇందులో ఆచార్యులు మరియు పరిశోధక విద్యార్థులు రాసిన అనేక వ్యాసాలు, సమీక్షలు, సంపాదకీయాల వంటి ఎంతో ఉపయుక్త సమాచారాన్ని అందించారు.

**పరిశోధన:**

'పరిశోధన' అనగా తెలియని విషయాలను తెలుసుకునేందుకు శోధించడం. దీనినే ఆంగ్లంలో 'Research' అని అంటారు. 'సాంకేతిక పరిశోధన', 'శాస్త్రీయ పరిశోధన', 'సాహిత్య పరిశోధన' ఇలా

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

పరిశోధన అనేది చాలా రకాలుగా ఉంటుంది. తెలుగులో పరిశోధనను ఒక 'సృజనాత్మక ఆధునిక సాహిత్య ప్రక్రియ'గా పేర్కొంటున్నారు. అంతర్జాలంలో తెలుగు పరిశోధనకు సంబంధించి చాలా వనరులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. తెలుగులో వివిధ విశ్వవిద్యాలయాల నుండి వస్తున్న పరిశోధన గ్రంథాలను సేకరించి ఒకేచోట ఉంచడం జరిగింది. పరిశోధన చేయాలనుకునే వారికి ఇది ఒక గ్రంథాలయం లాగా ఉపయోగపడుతున్నది. ఇందులో సుమారు 250కి పైగా సిద్ధాంత గ్రంథాలను పొందుపరిచారు. అంతేకాకుండా పరిశోధకులకు మార్గదర్శకమయ్యేట్టుగా ఆచార్య వెలుదండ నిత్యానందరావు గారు వెలువరించిన "విశ్వవిద్యాలయాల్లో తెలుగు పరిశోధన" పుస్తకంలోని పరిశోధన గ్రంథాల సమాచారాన్ని పట్టిక రూపంలో ఇవ్వడం ఎంతో ఉపయుక్తంగా ఉంది.

**లేఖారచన:**

లేఖారచన తెలుగు సాహిత్య ప్రక్రియల్లో ఎంతో విభిన్నమైనది. సాధారణంగా లేఖారచనను సమాచారాన్ని తెలియజేయడానికి వినియోగిస్తారు. తెలుగు సాహిత్యంలో గురజాడ లేఖలు, చలం ప్రేమ లేఖలు, శారద లేఖలు, రావిశాస్త్రి లేఖలు వంటివి ఎంతో ప్రసిద్ధి పొందాయి. ఇవన్నీ కూడా ఆయా కవులు, రచయితలు వివిధ సందర్భాలలో రాసిన లేఖాసంకలనాలు. అంతర్జాలంలో కూడా ఈ ప్రసిద్ధ లేఖా సంకలనాలను అక్కడక్కడ పొందుపరచడంతో పాటు, ఆధునిక కవుల రచయితల లేఖారచన కూడా అక్కడక్కడ కనిపిస్తుంది. కథానిలయం 'శారదలేఖలు' కొన్నింటిని పొందుపరిచారు. చలం ఫౌండేషన్ వారు చలంగుడిపాటి.కాం అనే లేఖాసంకలనాన్ని ఇ-పుస్తక రూపంలో పొందుపరిచారు.

**పేరడీ:**

వ్యంగ్యానుకరణమే పేరడీ. తెలుగులో వచ్చిన ప్రసిద్ధ పాటలను అనుకరిస్తూ, హాస్యస్ఫోరకంగా, వ్యంగ్యంగా రాసే పాటలను పేరడీ పాటలు అంటారు. వీటిని ప్రజలు చాలా ఇష్టపడుతారు. తెలుగులో శ్రీరమణ, జరుక్ శాస్త్రి, జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు మొదలగువారి పేరడీలు చాలా ప్రసిద్ధిపొందాయి.

ఎస్.ఎం.రావు బండి అనే బ్లాగులో రావు గారు రాసిన అనేక పేరడీ పాటలు కనబడుతాయి.

**మ్యూజింగ్స్:**

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

ఆధునిక సాహిత్య ప్రక్రియల్లో ఒక విలక్షణమైన ప్రక్రియ ఇది. 'మ్యూజింగ్' అనేది ఆంగ్ల పదం. దీనికి అర్థం 'ఆలోచనలో మునిగి ఉండటం', లేదా 'లోతుగా ఆలోచించడం'. ఏదైనా ఒక అంశంపై తన ఆలోచనలను రాస్తే వాటిని మ్యూజింగ్స్ అనవచ్చు. తెలుగులో 'చలం మ్యూజింగ్స్' చాలా ప్రసిద్ధి. చలంతో పాటు గొల్లపూడి మారుతీరావు వంటి ఎంతోమంది మ్యూజింగ్స్ ని రాశారు. ప్రముఖ పాత్రికేయుడు, రచయిత వనం జ్వాలా నరసింహారావు గారు 'జ్వాలాస్ మ్యూజింగ్స్' పేరిట బ్లాగును నిర్వహిస్తున్నారు.

**జానపద సాహిత్యం:**

'జనపదం' అంటే పల్లెటూరు. పల్లె జనాలు పాడుకునే పాటలు 'జానపద గేయాలు'. గ్రామీణ నేపథ్యంలో మౌఖికంగా పుట్టిన సాహిత్యాన్ని 'జానపద సాహిత్యం' అని పిలుస్తారు. కొన్ని తరాల వరకు కూడా ఈ సాహిత్యం అంతా మౌఖికంగానే ప్రసారం జరిగింది. ఆధునిక కాలంలో 'బిరుదురాజు రామరాజు', శ్రీపాద గోపాలకృష్ణమూర్తి, నేదునూరి గంగాధరం, నాయని కృష్ణకుమారి వంటి వారి కృషితో కొన్ని వేల జానపద గేయాలు, వాఙ్మయం అంతా గ్రంథస్థం చేయబడింది. జానపద వాఙ్మయంలో జానపద గేయాలు, కళారూపాలు, కథలు, సామెతలు, పొడుపుకథలు, జాతీయాలు మొదలగునవి కలవు. ఈ జానపద గేయాలను బిరుదురాజు రామరాజు గారు పిల్లల పాటలు, స్త్రీల పాటలు, వేడుకల పాటలు, శ్రామికుల గేయాలకుగా విభజించి, ప్రకటించారు. అంతర్జాలం విస్తృతమయ్యాక జానపద గేయాలకు విశేష ప్రాచుర్యం లభించింది. ఆడియో, వీడియో రూపాల్లో అనేక జానపద గేయాలను గాయకులు, ఔత్సాహికులు అందుబాటులో ఉంచుతున్నారు. నేటి కాలంలో అంతర్జాలంలో జానపద సాహిత్యానికి సంబంధించి విశేషమైన వనరులు అందుబాటులో ఉన్నాయి..

**పాటలు:**

తెలుగు వారి నిత్యజీవితంలో భాగమైనవి పాటలు, పనీపాట అనే జంటపదాలు మనందరికీ తెలిసినవే. గానయోగ్యమైనది పాట, దీనికే గీతము, గేయము అని కూడా పేరు కలదు. సాధారణంగా పాటలో పల్లవి, అనుపల్లవి, చరణం అనే భాగాలు ఉంటాయి. తెలుగు పాటలను అందులో ఉండే విషయాన్ని బట్టి లలిత గీతాలు, భక్తి గీతాలు, దేశభక్తి గీతాలు, శాస్త్రీయ గీతాలు వంటి వర్గీకరణలు చేశారు. తెలుగులో ఆరుద్ర, సి. నారాయణ రెడ్డి, శ్రీశ్రీ, దాశరథి, బసవరాజు అప్పారావు,

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

రాయప్రోలు సుబ్బారావు, విద్వాన్ విశ్వం, గోరేటి వెంకన్న, అందెశ్రీ మొదలగు వారు ఆధునిక కాలంలో అద్భుతమైన పాటలను రచించారు.

సినీయేతర కవులు పాటలను రాసి బ్లాగులు, వెబ్సైట్లు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రకటిస్తున్నారు.

శోభనాచల అనే బ్లాగులో ఎంతో మంది ప్రముఖులు రాసిన పాటలను సంకలనం చేసి ఉంచారు. ఇందులో ఎంకి పాటలు, దాశరథి గేయాలు, అన్నమాచార్య కీర్తనలు, దేశభక్తి గేయాలు, ప్రబోధ గేయాలు, లలిత గేయాలు మొదలగు వర్గీకరణాల్లో ఎన్నో పాటలు ఉన్నాయి.

**బాల సాహిత్యం:**

రెండు సంవత్సరాల నుండి పదహారు సంవత్సరాల వయస్సు మధ్య ఉన్న వారిని బాలలుగా పరిణిస్తారు. వీరి కొరకు పెద్దలు రాసిన సాహిత్యంగానీ, పిల్లలే రాసిన సాహిత్యాన్ని గానీ 'బాల సాహిత్యం'గా చెప్పుకోవచ్చు. రామాయణ, మహాభారత, భాగవత గ్రంథాలలో సైతం బాలసాహిత్య ఛాయలు కనిపిస్తున్నప్పటికీ, ఆధునిక యుగంలో 'బాల సాహిత్యం' ప్రత్యేక విభాగంగా విశేష ప్రాచుర్యం పొందింది. ప్రత్యేకించి 'బాల సాహిత్య రచయితలు ఆధునిక కాలంలో కనబడుతున్నారు. కథలు, నీతి కథలు, పద్యాలు, పాటలు, నాటికలు ఇటువంటి ప్రక్రియలలో బాలసాహిత్యం అందుబాటులో ఉంది. తెలుగులో ప్రత్యేకించి పిల్లల కొరకే నడిపిన పత్రికలు బాలమిత్ర, చందమామ, జాబిల్లి, బాలభారతి వంటివి మనకు తెలిసినవే.

అంతర్జాలంలో విశేష బాల సాహిత్యం అందుబాటులో ఉన్నది. పిల్లలకు అటు వినోదంతో పాటు విజ్ఞానాన్ని అందించే అనేక వెబ్సైట్లు, బ్లాగులు మనకు కనబడుతాయి,

**సమీక్ష:**

సమీక్ష అనే పదానికి నిఘంటువు అర్థం 'అవగాహనము', వీక్షణ అంటే దృష్టి. సమ్యక్ వీక్షణమే సమీక్ష. అంటే 'సమదృష్టి' ఒక రంగానికి చెందిన రచనలు, చిత్ర ప్రదర్శన, సినిమాలు మొదలైన అనేక విషయాలను పక్షపాత రహితంగా విశ్లేషిస్తూ, వాటిలోని మంచీచెడూ అందరికీ అర్థమయ్యేలా చెప్పడమే సమీక్ష. విమర్శను, సమీక్షను దాదాపుగా ఒకే రకమైన ప్రక్రియలుగా చెప్పవచ్చు. సాహిత్య పరంగా పుస్తక సమీక్షలు అనేక బ్లాగుల్లో, వెబ్సైట్లలో, జాల పత్రికలలో

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

చూస్తున్నాం. ఏదైనా పుస్తకాన్ని చదివిన పుస్తకాభిమాని దానిని సమీక్ష చేయడం మనకు చాలా చోట్ల కనబడుతుంది.

**నాటకం/ నాటిక:**

'నాటకం' అనేది సంగీతం, పాటలు, నృత్యాలతో కూడుకున్న ప్రక్రియ-యక్షగానానికి రూపాంతరమైన నాటకానికి సూత్రధారుడే ఆయువు పట్టు. ఇందులోని పాత్రలన్నీ తమను తామే పరిచయం చేసుకుంటూ రంగప్రవేశం చేస్తాయి. పదహారవ శతాబ్దంలో ప్రారంభమైన నాటక ప్రక్రియను చిందు. భాగవతము, యక్షగాన నాటకం, వీధి భాగవతం, బయలాట అనీ పిలుస్తారు. నాటకాలలో వీధి నాటకాలు, స్టేజి నాటకాలు, రేడియో నాటకాలు, సాంఘిక నాటకాలు, జానపద నాటకాలు ఇలా చాలా రకాలు ఉన్నాయి. ఆధునిక నాటక రచన సుమారు 18605 సంవత్సరం ప్రాంతాల్లో ప్రారంభమైనట్లు చెబుతారు.

రేడియోలు, టీవీలు వచ్చిన తొలినాళ్ళలో నాటక ప్రక్రియ విశేష ఆదరణ పొందింది. ఎంతో మంది ఆధునిక కవులు సామాజిక స్పృహతో కూడిన నాటికలు రచించారు. జాతీయోద్యమంలో కూడా ఈ ప్రక్రియా ప్రాధాన్యం విస్మరించలేము. అంతర్జాలంలో కూడా అనేక మంది కవులు, రచయితలు నాటకాలు, నాటికలు తమ తమ బ్లాగుల్లో పొందుపరిచారు. పంతుల వెంకట రాధాకృష్ణ గారు పరాక్రి జయ పదనిసలు అనే బ్లాగులో , నడిపేటువంటి "పరివర్తన", హాస్యంతో కూడిన "వంటకో మనిషి" వంటి నాటికలను స్వయంగా రచించి అందించారు. పూలబాల బ్లాగులో వెంకట్ పూలబాల గారు రాసిన అనేక రేడియో నాటికలు ఉన్నాయి.

ఇలా ఆధునిక సాహిత్య ప్రక్రియలైనా హరివిల్లు, మణిపూసలు, గింజలు, నానీలు, పూతరేకులు, శ్రీ పదాలు, వంటి ఎన్నో అత్యాధునిక కవితా రూపాలు రోజుకొకటి మనకు అంతర్జాలంలో దర్శనమిస్తున్నాయి. ఇవి చాలా వరకు ఏకరూపత కలిగి ఉన్నప్పటికీ, దేనికదే ప్రత్యేక లక్షణాలతో కవుల ఆదరణను చూరగొంటు న్నాయి

**ఆధార గ్రంథాలు:**

1. కమలాకర శర్మ, సాగి కదంబం (తెలుగు సాహిత్య ప్రక్రియలు – రూపాలు) హైదరాబాద్:
2. మూసీ సాహిత్య సాంస్కృతిక చారిత్రక పత్రిక

3. చంద్రశేఖర్ రెడ్డి, రాచపాళెం. సాహిత్య పరిశోధన సూత్రాలు. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌజ్, హైదరాబాద్.
4. ద్వాదశి నారాయణ శాస్త్రి,. తెలుగు సాహిత్య చరిత్ర.: ప్రగతి పబ్లికేషన్స్, హైదరాబాద్.
5. డా,,పుట్ల హేమ లత, అంతర్జాలంలో తెలుగు సాహిత్యం మానస& మనోజ్ఞ ప్రచురణలు రాజమండ్రి.